# ప్రతిపాదనలు పంపించాలి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 17 : ఈ నెల 18వ తేదీలోగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలను పంపించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్ అన్నారు. మంగళవారం రిటర్నింగ్, నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమయ్యే వాహనాలతోపాటు ఆయా బృందాలకు అవసరమయ్యే వాహనాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎన్నికల కు టెండర్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్రణాళికతోపాటు జిల్లా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఫారం12 డీ ముద్రణకోసం ప్రింటింగ్ ప్రెస్‌ల గుర్తింపు, అంగన్‌వాడీల ద్వారా ఓ టర్లకు ఫారం-12 డీని పంపించాలని, వీ టిని నిర్ధారణ చేసేందుకు సీడీపీవోలు సూపర్‌వైజర్లను అధికారులుగా నియమించాలని తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనీల్‌కుమార్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ఉన్నారు.

**చిరుధాన్యాల పంటకు అనువైన నేలలు**

మహబూబ్‌నగర్ జిల్లాలో చిరుధాన్యాల పంటలను సాగు చేసేందుకు ఎంతో అనువైన నేలలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లా చిరుధాన్యాల పంటకు ఎంపికైన నేపథ్యంలో మంగళవారం కేంద్రబృందం కలెక్టర్ రవినాయక్‌తో కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్ ప్రాజెక్టు వన్ జిల్లా కింద మహబూబ్‌నగర్ జిల్లా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. చిరుధాన్యాల పంటలను పెంచేందుకు అన్ని రకాలుగా ఇక్కడి భూములు వాతావారణం అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అండర్ కార్యదిర్శ అమిత్‌షా, పీఎంయూ కన్సల్టెంట్ హిమాన్స్ కోరడే, స్టేట్ నోడల్ అధికారి పద్మజా, నాబర్డ్ ఏజీఎం షణ్ముఖ చారి ఆధ్వర్యంలోని బృందం హన్వాడ మండలంలోని పలుగ్రామాలను, బోయపల్లిలో అయిల్ పాంతోటను, గండీడ్‌లోని చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా శాఖాల అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి వలసల జోరు

- **పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

జడ్చర్ల, అక్టోబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్‌ఎస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల వలసల జోరు కొనసాగుతున్నది. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ సత్యనారాయణ, బీజేపీ వార్డు సభ్యులు కృష్ణతోపాటు పదిమంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఊర్కొండపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు జహంగీర్ ఆధ్వర్యంలో 10 మంది నాయకులు, బీజేపీ మాజీ ఉపసర్పంచ్ పోలెయాదయ్య సహా 20మంది బీజేపీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల పట్టణ లారీ డ్రైవర్ల అసోసియేషన్ నుంచి 40మంది సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారి కి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలంతా బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని వారంతా ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి

- **జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి**

పాలమూరు, అక్టోబర్ 17 : జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు వద్ద తూకంలో రైతులను మోసం చేయొద్దని హెచ్చరించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. సీజినల్ వ్యా ధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలో క్షేత్ర స్థాయిలో నివేదిక తీసుకొని ప్రజల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలను తీసుకునేలా జిల్లా వైద్యశాఖ అధికారులకు సూచించారు.

సమావేశంలో వైస్ చైర్మన్ యాదయ్య, సీఈవో జ్యోతి, అదనపు కలెక్టర్, డీఆర్డీవో యాదయ్య, మండల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rajendranagar కి చెందిన Pathlavath Srinivas S/o P. Shankar, aged 25 years, Occ: Business, R/o H.No.2-4-103/1, Upaparipally, Rajendranagar, RangaReddy Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగానీ, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential House plot admeasuring 133 Sq.yards, shown in Sky blue colour in the plan, in Sy.No. 5/1/1/1/1/2, situated within the limites of Rajapur Village & Mandal, Mahabubnagar Dist.
**Bounded by: East:** non agriculture land of P. Ramesh, **West:** non agriculture land of B. Chennaiah, **North:** Land of Narayana Reddy, **South:** 20ft. Road

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

# రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో విజేతగా నిలువాలి

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 17 : రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో జిల్లా జట్టు విజేతగా నిలువాలని బాలుర కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారీ అన్నారు. సదాశివపేట్‌లో బుధవారం నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-19 కబడ్డీ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్లు తరలివెళ్లాయి. మంగళవారం బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే క్రీడా కోటాలో ఉ ద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి, వాగ్దేవి జూనియర్ కళాశా ల కరస్పాడెంట్ విజేత వెంకట్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య, రమేశ్, ప్రకాశ్, కోచ్ రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**జట్టు వివరాలు..**

**బాలుర జట్టు**

దినకర్, వంశీకుమార్, బాలకృష్ణ, పాండు, శ్రీకాంత్, రఘు, గోపాల్, సుదేష్, గణేశ్, సందీప్, శివకుమార్, యూనుస్, శివకుమార్.

**బాలికల జట్టు..**

అక్షిత, నవీత, అనిత, పార్వతి, సింధూజ, సనాబేగం, మానస, త్రిష, వరలక్ష్మి, గాయత్రి, శ్రావణి, అనూష, కీర్తన

# జాతీయస్థాయి పోటీల్లో రాణించాలి

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 17 : జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నీలో రాష్ట్ర జట్టు విజేతగా నిలవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి 27వరకు గోవా రాష్ట్రంలోని పంజియమ్‌లో నిర్వహించనున్న 37వ జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టును అభినందించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో రాష్ట్ర జట్టు క్రీడాకారులు మంగళవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. జట్టు క్రీడాకారులను డీఎస్‌డీవో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభగల క్రీడాకారులకు కొదవలేదని, నెట్‌బాల్ జాతీయస్థాయిలో ఎంతో మంది క్రీడాకారులు రాణించారని గుర్తు చేశారు. ప్రతిభ గల క్రీడాకారులకు అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. టోర్నీ సాంకేతిక నిపుణులుగా ఎంపికైన విక్రమ్ ఆదిత్యరెడ్డి, ఖాజాఖాన్‌ను అభినందించారు. కార్యక్రమంలో నెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విక్రమ్ ఆదిత్యరెడ్డి, ఖాజాఖాన్, కోచ్‌లు సోహెల్ ఉర్ రహెమాన్, మనోజ్‌కుమార్, అరుణజ్యోతి, స్వప్న, వినోద్, మేనేజర్లు సాదత్‌ఖాన్, రఘురామ్, ఆఫ్రిన్‌బేగం తదితరులు ఉన్నారు.

**పురుషుల జట్టు..**

జన్నుహరీశ్, కంబల శ్రీనివాస్, పరిమిళ వంశీకృష్ణ, ముజీబుద్దీన్, మహ్మద్ జక్వన్‌ఖాన్, దిలీప్ కుమార్, రాజీవ్, హబీబ్‌ఖాన్, సంతోష్, ప్రకాశ్, సుమన్, రమావత్, దస్నూనాయక్,

**మహిళ జట్టు...**

మౌనిక, అఖిల, గౌతమి, సంగీత, శిరిషరాణి, వరలక్ష్మి, అరుణ, ప్రియాంక, మేఘన, సాయి చైత్ర, సౌమ్యరెడ్డి, శ్రీష్టిఠాకూర్.

**ఫస్ట్-5 మహిళా జట్టు..**

ముస్కాన్‌బేగం, సమిత, నందిని, లితీష, స్ఫూర్తి, అనూష, సింధూజ, యశశ్రీ, గోపిచంద్రిక.

Summons for settlement of issues
(05,R 15)

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT: NARAYANPET**
**O.S.No:94 of 2017**

Between:
**Dr. Padmakala** — Plaintiff
**And**
**Dr. Bharath Bushan** — Defendant

To,
**Dr. Bharath Bushan @ Barathkumar S/o M. Satyanarayana age 45 years occup: Doctor, R/o H.No. 12- 11-1473/A/1 Ragavendra Nagar Jamiya Osmania Hyderabad -61**

Whereas plaintiff/s have instituted suit against you for recovery of money.

Hereby you are summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall accompanied by same person able to answer all such question on **20.10.2023 at 10-30 clock** in the noon to answer the claim and further you are hereby directed to file on that day a written statement of defense to produce on the said day all document in you possession power upon which your base your defense of claim for set off counter claim and where you rely on any the on document weather in you possession or power or not evidence in support of your defense claim for set of counter claim you shall enter such document in list to be annexed to the written to the statement. TAKEN Notice that in default of your appearance on day before mentioned the suit will be heard and determined in your absence. Given under my hand the seal of the Court this 16th day of October, 2023,

**JUDGE**

**Note:** You Should appear and file the written statement and documents within 30 days from the date of receipt of this summon in order to avoid passing the order if any against you in ex-parte.
Through Counsels for the plaintiff:

**Sri Mallikarjun,** BA, LLB, **Surendra Chary V.,** BBA, LLB
Advocates,
Satya Sai Colony, Narayanpet town & Dist.,

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**

NT-MBNR

**WANTED**

★ **సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్** కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**

NT-MBNR

★ **హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.

NT-310352-All

★ **రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**PLOT FOR SALE**

★ **కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్** ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**LAND FOR SALE**

★ **C.C. కుంట మండలం, లాల్‌కోట** మరియు **నెల్లికొండి** మధ్యలో నెల్లికొండి శివార్, **100 ft BT Road (Bus Road)** కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : **9440075532.**

NT-MBNR

**CHANGE OF NAME**

**I, Abdul Salim.** S/o **Abdul Rasheed.** R/o H.No: 12-34, Darabeg Gutta, kaverammpeta Jadcherla (M), Mahabubnagar, Dist. (TS).. Here by state that I have changed my name from **Abdul Salim** (Old name) to **Abdul Saleem** (New name)

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.